# ప్రతిభ

## పోటీ పరీక్షల ప్రత్యేకం
## కరెంట్ అఫైర్స్



భారత మహిళా క్రికెటర్ జులన్ గోస్వామి మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక వికెట్లు (181) తీసిన బౌలర్‌గా ఇటీవల ప్రపంచ రికార్డు సృష్టించారు.



భారత సంతతికి చెందిన న్యాయకోవిదుడు అమూల్ థాపర్ అమెరికా అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# అత్యంత పరిశుభ్రమైన రైల్వేస్టేషన్ ఏది..?

**1.** 38 ఏళ్ల భారత సంతతి వైద్యుడు లియో వరద్కర్ 2017 జూన్ 14 న ఏ యూరోపియన్ దేశ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు?
ఎ) ఐర్లాండ్ బి) ఇటలీ సి) ఆస్ట్రియా డి) ఫిన్లాండ్

**2.** 2017 జూన్‌లో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎంత శాతం పెంచింది?
ఎ) 0.25% బి) 0.50% సి) 0.75% డి) 1%

**3.** ఇటీవల ఏ నగరంలోని లాటిమర్ రోడ్‌లో 24 అంతస్తుల గ్రెన్‌ఫెల్ టవర్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న ఘటనలో 87 మంది ప్రాణాలు కోల్పోయారు?
ఎ) పారిస్ బి) లండన్
సి) న్యూయార్క్ డి) బీజింగ్

**4.** రాష్ట్రంలోనే మొట్టమొదటి పురపాలక గురుకుల కళాశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఏ జిల్లాలో ప్రారంభించింది?
ఎ) విశాఖపట్నం బి) విజయనగరం
సి) నెల్లూరు డి) అనంతపురం

**5.** ఉపాధ్యాయుల హాజరు మొదలుకుని విద్యార్థుల పనితీరు వరకు అన్ని విషయాలను ఆధార్ ఆధారిత వేలిముద్రల ద్వారా డిజిటల్ రూపంలో నమోదు చేసే స్మార్ట్ స్కూల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏ రాష్ట్రాల్లో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక
బి) ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్, ఝార్ఖండ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్
డి) ఆంధ్రప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, కేరళ, గోవా

**6.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.
ఎ) మ్యాన్ బుకర్ అంతర్జాతీయ పురస్కారం - 2017 ను ఇజ్రాయెల్ రచయిత డేవిడ్ గ్రాస్‌మన్‌కు ప్రకటించారు.
బి) 'ఏ హార్స్ వాక్స్ ఇన్‌టూ ఎ బార్' అనే నవలకు ఆయనకు ఈ గౌరవం దక్కింది. హిబ్రూ భాషలో రాసిన ఈ పుస్తకాన్ని జెస్సికా కోహెన్ (అమెరికా) ఆంగ్లంలోకి అనువదించారు.
సి) ఆంగ్లంలోకి అనువాదమైన ఉత్తమ కాల్పనిక రచనకు ఈ పురస్కారాన్ని 2005 నుంచి ఇస్తున్నారు. రూ. 41 లక్షల నగదు బహుమతిని గ్రాస్‌మన్, జెస్సికా పంచుకుంటారు.
డి) పైవన్నీ

**7.** 2017 జూన్‌లో దిల్లీలో మరణించిన ప్రఫుల్ల చంద్ర నట్వర్‌లాల్ భగవతి (పీఎన్ భగవతి) నిర్వహించిన పదవి ఏది?
ఎ) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
బి) అటార్నీ జనరల్
సి) కేంద్ర ఎన్నికల కమిషనర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**8.** కార్నెల్ విశ్వవిద్యాలయం, ప్రపంచ మేధో సంపత్తి సమాఖ్య సంయుక్తంగా రూపొందించిన అంతర్జాతీయ ఆవిష్కరణ సూచీ(జీఐఐ) - 2017 లో భారత్ ఏ ర్యాంకు సాధించింది?
ఎ) 30 బి) 40 సి) 50 డి) 60

**9.** జీఎస్‌టీ (వస్తు, సేవల పన్ను) ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 2017 ఏప్రిల్ 1 బి) 2017 మే 1
సి) 2017 జూన్ 1 డి) 2017 జులై 1

**10.** జాతీయ వీధి దీపాల ప్రాజెక్టు కింద దేశంలో తొలిసారిగా గ్రామీణ ప్రాంతాల్లో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ఏ రాష్ట్రంలో ప్రారంభించనున్నట్లు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది?
ఎ) గుజరాత్ బి) ఉత్తర్ ప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) బిహార్

**11.** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఏ రోజున భారీ రాకెట్ జీఎస్ఎల్‌వీ మార్క్ 3 డీ 1 ను విజయవంతంగా ప్రయోగించింది?
ఎ) 2017 జూన్ 5 బి) 2017 జూన్ 10
సి) 2017 జూన్ 15 డి) 2017 జూన్ 20

**ప్రతిభ పేజీలపై మీ సూచనలు పంపాల్సిన మెయిల్ ఐడీ**
pratibhadesk@eenadu.net

**12.** నేపాల్ నూతన ప్రధానమంత్రిగా షేర్ బహదూర్ దేవ్‌బా ఇటీవల ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవి చేపట్టడం ఇది ఎన్నోసారి?
ఎ) రెండోసారి బి) మూడోసారి
సి) నాలుగోసారి డి) అయిదోసారి

**13.** 2017 మే 29 నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరు రోజులపాటు నాలుగు దేశాల్లో పర్యటించారు. ప్రధాని పర్యటనలో భాగంగా సందర్శించిన దేశాల సరైన వరుస క్రమాన్ని గుర్తించండి.
ఎ) స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, రష్యా
బి) జర్మనీ, స్పెయిన్, రష్యా, ఫ్రాన్స్
సి) రష్యా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్
డి) ఫ్రాన్స్, స్పెయిన్, జర్మనీ, రష్యా

**14.** రైతుల నిరసనలు, ఆందోళనలకు సంబంధించి ఇటీవల వార్తల్లోకి వచ్చిన మంద్‌సౌర్, దేవాస్ జిల్లాలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) తమిళనాడు

**15.** అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) చేపట్టబోయే సుదూర అంతరిక్ష యాత్రలకు ఎంపికైన భారత అమెరికన్ ఎవరు?
ఎ) సుధీర్ మోరె బి) రాజాచారి
సి) త్యాగరాజన్ డి) సర్వేష్ శర్మ

**16.** ఏ దేశానికి చెందిన గాబ్రియెలా డబ్రోస్కీ అనే క్రీడాకారిణితో కలిసి భారత్‌కు చెందిన రోహన్ బోపన్న 2017 ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ గెలుచుకున్నాడు?
ఎ) కొలంబియా బి) జర్మనీ సి) కెనడా డి) అమెరికా

**17.** ప్రముఖ రచయిత, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి (సినారె) హైదరాబాద్‌లో ఏ రోజున మరణించారు?
ఎ) 2017 జూన్ 10 బి) 2017 జూన్ 12
సి) 2017 జూన్ 14 డి) 2017 జూన్ 16

**18.** భారత ప్రభుత్వ ప్రతిపాదన ప్రకారం ఏటా జూన్ 21 ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఏ సంవత్సరం నుంచి నిర్వహిస్తున్నారు?
ఎ) 2013 బి) 2014 సి) 2015 డి) 2016

**19.** అఫ్గనిస్థాన్, ఐర్లాండ్ జట్లకు టెస్టు హోదా కల్పించాలని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఇటీవల నిర్ణయించింది. దీంతో టెస్టు హోదా కలిగిన దేశాల సంఖ్య ఎంతకు చేరింది?
ఎ) 10 బి) 11 సి) 12 డి) 13

**20.** ఎన్డీఏ రాష్ట్రపతి అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ బోర్డు ప్రకటించిన రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) గుజరాత్
సి) మధ్యప్రదేశ్ డి) బిహార్

**21.** 'ఛత్రపతి శివాజీ మహరాజ్ కృషి సన్మాన్ యోజన' పేరిట ఏ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ. 34,020 కోట్ల మేర భారీ రుణ మాఫీ పథకాన్ని ప్రకటించింది?
ఎ) గుజరాత్ బి) ఉత్తర్ ప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) పశ్చిమ్ బంగ

**22.** 'ది ఎమర్జెన్సీ - ఇండియన్ డెమోక్రసీస్ డార్కెస్ట్ అవర్' పుస్తక రచయిత?
ఎ) కె. రూపన్‌వాలా బి) ఎ. సూర్యప్రకాశ్
సి) ఆర్. మోహన్‌సింగ్ డి) ఎల్. రామ్‌కిషన్

**23.** బోల్తా పడిన పెట్రోల్ ట్యాంకరు నుంచి ప్రజలు ఇంధనాన్ని సేకరిస్తున్న సమయంలో ఆ ట్యాంకరు పేలిపోయి 151 మంది మరణించిన ఘటన 2017 జూన్ 25 న ఏ దేశంలో చోటుచేసుకుంది?
ఎ) పాకిస్థాన్ బి) సౌదీ అరేబియా
సి) ఖతార్ డి) ఆస్ట్రియా

**24.** ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్ - 2017 విజేత?
ఎ) పారుపల్లి కశ్యప్ బి) హెచ్.ఎస్. ప్రణయ్
సి) సాయి ప్రణీత్ డి) కిదాంబి శ్రీకాంత్

**25.** మిస్ ఇండియా 2017 టైటిల్ విజేత?
ఎ) మానుషి ఛిల్లార్, హరియాణా
బి) సనా దువా, జమ్మూ కశ్మీర్
సి) ప్రియంకా కుమారి, బిహార్
డి) స్వప్నా పాటిల్, మహారాష్ట్ర

**26.** ప్రస్తుతం దేశంలో సుదీర్ఘకాలంగా గవర్నరు పదవిలో కొనసాగుతున్న వారి జాబితాలో ఎవరు తొలిస్థానంలో ఉన్నారు?
ఎ) ఎన్‌ఎన్ ఓహ్రా, జమ్మూ కశ్మీర్
బి) ఈఎస్ఎల్ నరసింహన్, ఏపీ, తెలంగాణ
సి) పద్మనాభ ఆచార్య, నాగాలాండ్
డి) ఓం ప్రకాష్ కోహ్లి, గుజరాత్

**27.** 'జాతీయ ఉత్తమ నటుడు - 2016 పురస్కారాన్ని ఇటీవల ఎవరు గెలుచుకున్నారు?
ఎ) రణ్‌బీర్‌సింగ్ బి) అక్షయ్ కుమార్
సి) అమితాబ్ బచ్చన్ డి) సల్మాన్ ఖాన్

**28.** థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీ - 2017 విజేత?
ఎ) కిదాంబి శ్రీకాంత్ బి) హెచ్.ఎస్. ప్రణయ్
సి) సాయి ప్రణీత్ డి) పారుపల్లి కశ్యప్

**29.** ఇషా ఫౌండేషన్ ఇటీవల ఏ నగర సమీపంలో ఏర్పాటు చేసిన 112 అడుగుల ఎత్తయిన ఆది యోగి విగ్రహం గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించింది?
ఎ) విశాఖపట్నం బి) హైదరాబాద్
సి) కోయంబత్తూర్ డి) తిరువనంతపురం

**30.** ప్రతిష్ఠాత్మక 'జాతీయ ఫ్లోరెన్స్ నైటింగేల్' పురస్కారాన్ని ఇటీవల రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతులమీదుగా అందుకున్న తెలుగు మహిళ ఎవరు?
ఎ) వేజెండ్ల గోవిందమ్మ, గుంటూరు జిల్లా
బి) దున్న జయ, నల్గొండ జిల్లా
సి) మద్దెల ప్రమీలాదేవి, కర్నూలు జిల్లా
డి) పై ముగ్గురూ

**31.** ఇమాన్యుయెల్ మెక్రాన్ ఇటీవల ఏ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
ఎ) గ్రీస్ బి) ఫ్రాన్స్ సి) లాత్వియా డి) రష్యా

**32.** భారత మాజీ నౌకాదళాధికారి కులభూషణ్ జాదవ్‌కు పాకిస్థాన్ మరణశిక్ష విధించిన కేసులో అంతర్జాతీయ న్యాయస్థానంలో భారత్ తరపున వాదనలు వినిపించిన ప్రధాన న్యాయవాది ఎవరు?
ఎ) రామ్ జత్మలానీ బి) హరీష్ సాల్వే
సి) గోపాల్ సుబ్రహ్మణ్యం డి) ఫాలి నారిమన్

**33.** స్వచ్ఛ రైల్వే స్టేషన్ సర్వే - 2017 లో ఏ 1 విభాగంలో దేశంలోకెల్లా అత్యంత పరిశుభ్రమైన రైల్వేస్టేషన్‌గా నిలిచింది ఏది?
ఎ) సికింద్రాబాద్ బి) విజయవాడ
సి) జమ్మూతావి డి) విశాఖపట్నం

**34.** అరుదైన ఆసియన్ చీమల (టీరెక్స్ - టెరన్నోమైర్‌మెక్స్ రెక్స్)ను ఇటీవల తొలిసారిగా సజీవంగా ఏ దేశంలో గుర్తించారు?
ఎ) సింగపూర్ బి) జపాన్ సి) చైనా డి) నేపాల్

**35.** ఫోర్బ్స్ పత్రిక రూపొందించిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల ప్రజల జీవితాలను, రంగాలను మార్చివేసిన 25 మంది అంతర్జాతీయ మార్పు దిగ్గజాల జాబితాలో అగ్రస్థానంలో ఎవరు నిలిచారు?
ఎ) ముఖేశ్ అంబానీ బి) డొనాల్డ్ ట్రంప్
సి) జీవ్ అవిరామ్ డి) లారీ పేజ్



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

**36.** అమెరికాలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక 'నేషనల్ జియోగ్రాఫిక్ బీ' పోటీ - 2017 లో విజేతగా నిలిచిన భారత సంతతి విద్యార్థి?
ఎ) థామస్ రైట్ బి) ప్రణయ్ వరదా
సి) వేద భట్టారం డి) ప్రశాంత్ రంగనాథన్

**37.** 2017 మేలో 70 వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను ఏ దేశంలో నిర్వహించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) జర్మనీ

**38.** ఎవరెస్టు శిఖరాన్ని అయిదుసార్లు అధిరోహించిన తొలి భారత మహిళగా ఇటీవల రికార్డులకెక్కిన అన్షు జమ్‌సేన్పా ఏ రాష్ట్రానికి చెందిన మహిళ?
ఎ) నాగాలాండ్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

**39.** తమ ఇంట్లో పనిచేస్తున్న యువకుడికి ఇటీవల ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి దంపతులు తమ నివాస ప్రాంగణంలోనే దగ్గరుండి వివాహం జరిపించి వార్తల్లో నిలిచారు?
ఎ) తెలంగాణ బి) కర్ణాటక
సి) ఆంధ్రప్రదేశ్ డి) కేరళ

**40.** ఏ దేశంలోని మాంచెస్టర్ ఎరీనాలో జరిగిన ఆత్మాహుతి దాడిలో 22 మంది మరణించారు?
ఎ) అమెరికా బి) బ్రిటన్
సి) ఫ్రాన్స్ డి) కొలంబియా

**41.** ఏ రోజుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పదవీ బాధ్యతలు చేపట్టి మూడేళ్లు పూర్తయ్యాయి?
ఎ) 2017 మే 22 బి) 2017 మే 24
సి) 2017 మే 26 డి) 2017 మే 28

**42.** 'ది టర్బులెంట్ ఇయర్స్ 1980 - 1996 ' పుస్తక రచయిత?
ఎ) సోనియా గాంధీ బి) హమీద్ అన్సారీ
సి) ప్రణబ్ ముఖర్జీ డి) నరేంద్ర మోదీ

**43.** గ్రీకు న్యాయదేవత థెమిస్ విగ్రహాన్ని ఏ దేశ సుప్రీంకోర్టు ఆవరణలో ప్రతిష్ఠించడం ఇటీవల వివాదాస్పదమైంది?
ఎ) పాకిస్థాన్ బి) బంగ్లాదేశ్
సి) భూటాన్ డి) మయన్మార్

**44.** 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేత?
ఎ) చైనా బి) ఆస్ట్రేలియా
సి) ఇండియా డి) దక్షిణ కొరియా

**45.** గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఇటీవల ఏ రాష్ట్ర హైకోర్టు సూచించింది?
ఎ) గుజరాత్ బి) రాజస్థాన్
సి) ఉత్తర్ ప్రదేశ్ డి) మహారాష్ట్ర

**46.** జీఎస్‌టీపై సందేహాలను నివృత్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన టోల్ ఫ్రీ నెంబరు ఏది?
ఎ) 1800 1200 132 బి) 1800 1200 232
సి) 1800 1200 332 డి) 1800 1200 432

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1–ఎ | 9–డి | 17–బి | 25–ఎ | 33–డి | 41–సి |
| 2–ఎ | 10–సి | 18–సి | 26–బి | 34–ఎ | 42–సి |
| 3–బి | 11–ఎ | 19–సి | 27–బి | 35–ఎ | 43–బి |
| 4–సి | 12–సి | 20–డి | 28–సి | 36–బి | 44–డి |
| 5–సి | 13–బి | 21–సి | 29–సి | 37–సి | 45–బి |
| 6–డి | 14–ఎ | 22–బి | 30–డి | 38–బి | 46–బి |
| 7–డి | 15–బి | 23–ఎ | 31–బి | 39–ఎ | |
| 8–డి | 16–సి | 24–డి | 32–బి | 40–బి | |